క్లుప్తంగా

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, ఒళ్లు నొప్పులకు చికిత్స అందిస్తారన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్ రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

రేపు బండలాగుడు పోటీలు

చింతకొమ్మదిన్నె : తాడిగొట్ల సమీపంలోని స్పిన్నింగ్ వద్దనున్న చిన్నపల్లె యోగిశ్రీ నరసింహ్మస్వామి 216 ఆరాధన మహోత్సవం సందర్భంగా ఆదివారం బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గోసుల మునిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.70 వేలు, రెండవ బహుమతి రూ.50 వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతి రూ.15 వేలు, ఆరవ బహుమతి రూ.10 వేలు ఉంటాయన్నారు.

సేవా కార్యక్రమాలు చేయడం సంతోషం

కమలాపురం : ఉద్యోగాలు చేసుకుంటూ సేవా సంఘంగా ఏర్పడి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని ఏపీఎస్పీడీసీఎస్ ఎస్ఈ రమణ తెలిపారు. శుక్రవారం కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో వితరణ చేసిన బాడీ ఫ్రీజర్‌ను కమలాపురంకు చెందిన మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జూటూరు విజయ్‌కు ఆయన అందజేసి మాట్లాడారు. ఉద్యోగం చేసుకుంటూ తమ ఉద్యోగులు సేవా కార్యక్రమాలు వైపు కూడా దృష్టి సారించడం అందులో తనను భాగస్వామ్యం చేయడం గర్వంగా ఉందన్నారు. అలాగే వేసవి కాలంలో పాదాచారులు ఇబ్బందులు పడకుండా తమ విద్యుత్ ఉద్యోగుల తరపున చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, నిమ్మరసం, పానకం లాంటివి పంపిణీ చేస్తామన్నారు. ఈఈ శ్రీనివాసులరెడ్డి, డీఈ శివ భాస్కర్‌రెడ్డి, ఏఈ చాంద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రజలు సుభిక్షం

వేంపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పాతహాలు వీధి, బొద్దురాచన్న వీధుల్లో మేము మా బూత్ సిద్ధం అనే కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి ఈ ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. మనమందరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిసార్‌బాషా, వార్డు మెంబర్ బికారి, సచివాలయ కన్వీనర్లు నసీమ్ బాషా, ఆదినారాయణ, గృహసారధులు అంజి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్



బిస్మిల్లాబాదులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని బిస్మిల్లాబాద్, వెంకన్నగారిపల్లె గ్రామాలలో మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న ఆదినారాయణరెడ్డి, తదితరులు

వేంపల్లె : పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని వైఎస్సార్‌సీపీ యువనేత కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 6వ సచివాలయంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. పేదల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పాలన అందించారన్నారు. నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీలు భారతి, బ్రహ్మయ్య, వార్డు సభ్యులు నరసింహగౌడ్, సునీల్, సచివాలయ కన్వీనర్లు, సెక్రటరీ చరణ్, వీఆర్ఓ రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్



వీఎన్‌పల్లెలో డీకేటీ పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : పేద ప్రజల ఆరోగ్యమే మహా భాగ్యంగా సీఎం జగనన్న పాలన సాగుతోందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కమలాపురం నియోజకవర్గానికి చెందిన 117 మంది లబ్ధిదారులకు రూ.1.36 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారు అందజేసి మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పథకం ఉన్నప్పటికి ఏదో కారణం చేత కొంత మంది ఇతర ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న 117 మందికి రూ.1.36 కోట్లు చెక్కులను జగనన్న ఇవ్వడం హర్షణీయం అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ ఆపరేషన్ల తర్వాత కూడా వారికి ఆరోగ్య భరోసా పేరుతో విశ్రాంతి తీసుకున్న రోజులు కూడా నగదు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో రెండు సార్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మందికి టెస్ట్‌లు చేసి అవసరమైన మందులు పంపిణీ చేయడం చూస్తే పేద ప్రజల ఆరోగ్యం పట్ల జగనన్నకు ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. గతంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని మహానేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెడితే దేశమంతా ఏపీ వైపు చూసిందన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ సైతం మహానేతను ప్రశంసించారన్నారు. ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి కంటే రెండు అడుగులు ముందుకేసి మరింత సౌకర్యంగా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వైద్యశాఖలో వేల సంఖ్యలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు జగనన్న కృషి చేశారన్నారు. ఇంతగా చేస్తున్న జగనన్నను మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, చెన్నూరు ఎంపీపీ సురేష్ యాదవ్, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మీ, కమలాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీకేటీ పట్టాల పంపిణీ

వీరపునాయునిపల్లె : మండలంలోని భూమి లేని నిరుపేదలకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డీకేటీ పట్టాలను ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. భూమిలేని ప్రతి ఒక్కరికి భూమి పంపిణీ చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. మొదటి విడతలో 268 మందికి పట్టాలు అందించామన్నారు. రెండవ విడతలో మరి కొంతమందికి అందించామన్నారు. ఆర్ఐ భగీధర్‌రెడ్డి మాట్లాడుతూ కీర్తిపల్లె 3, కొమ్మద్ది 87, ఎస్.పాలగిరి 13, అనిమెల 19, అలిదెన 6, మొయిళ్లచెరువు 26, ఉరుటూరు 26, వెల్దుర్తి 9, తలపనూరు 4, ఎన్.పాలగిరి 70, పల్లివారిపల్లె ముగ్గురికి పట్టాలు అందించినట్లు తెలిపారు. వీరికి పంపిణీ చేసిన భూమి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, వీఆర్ఓ రాజశేఖర్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యండి

వీరపునాయునిపల్లె : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెలుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని కదిరేపల్లె, యు.రాజుపాలెం, తాటిమాకులపల్లె గ్రామాల్లో శుక్రవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కమలాపురం మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

చింతకొమ్మదిన్నె : స్థానిక పోలీస్‌స్టేషన్ వెనక అర్బన్ సెంటర్ నిర్మాణానికి రూ.80 లక్షలతో శుక్రవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి భూమి పూజ చేసి మాట్లాడారు. వైఎస్ జగనన్న ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం కోసం అనేక హెల్త్ సెంటర్ల నిర్మాణానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు గుత్తిరెడ్డి చంద్రహాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో బీటీ రోడ్డు నిర్మాణానికి..

పెండ్లిమర్రి : మండలంలోని మాచునూరు గ్రామం నుంచి వయా కోనాయపల్లె, చెన్నంరాజుపల్లె గ్రామం నుంచి వెల్లటూరు వరకు రూ.3.50 కోట్లతో బీటీ(తారు)రోడ్డు పనులకు శుక్రవారం మాచునూరు వద్ద ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి భూమిపూజ చేసి మాట్లాడారు. కమలాపురం నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం గ్రామాలకు లింకు రోడ్డులు మంజూరు చేయించామన్నారు. పనులు నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ లావణ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే చెన్నూరుకు రాక

చెన్నూరు : స్థానికంగా రూ.4 కోట్లతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడానికి శనివారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డిలు చెన్నూరుకు వస్తున్నట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. అలాగే మహిళలకు పంచాయతీ కార్యాలయంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం కూడా ఉంటుందన్నారు.

గ్రామస్తులకు కౌన్సెలింగ్

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రంగసాయిపురం గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఈశ్వరయ్య గ్రామంలో పర్యటించి రాబోవు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేల ప్రజలు సహకరించాలన్నారు.

విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

పులివెందుల రూరల్ : విద్యార్థులు చదువులపైనే కాకుండా ప్రతి విషయంలోనూ అవగాహన కలిగి ఉండాలని స్టాండర్డ్ క్లబ్ కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వినియోగదారుల దినోత్సవ సందర్భంగా నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణమ్మ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వినియోగదారుడు తాను కొన్న వస్తువు యొక్క నాణ్యతను పరీక్షించుకోవడం ఎలా? ఆ నాణ్యతను ఎవరు నిర్దేశిస్తారు? గుర్తించిన నాణ్యత లోపాన్ని ఎవరికి ఫిర్యాదు చేయాలి? వివిధ రకాల వస్తువులను గుర్తించడానికి బిస్‌కేర్ యాప్‌ను ఎలా ఉపయోగించాలో వివరించారు.

అభివృద్ధి సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



2వ వార్డులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

కమలాపురం : జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డు, కృష్ణానగర్ తదితర కాలనీల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న, నియోజకవర్గంలో తన తండ్రి చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మరింత అభివృద్ధి-సంక్షేమ పథకాల కోసం త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పి.రవీంద్రనాథ్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మహ్మద్ సాదిక్, గఫార్, గయాస్, పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఇస్మాయిల్, హిదాయత్, శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎన్ఆర్, నిఖిల్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఇర్ఫాన్, జావీద్, మోనార్క్, జిలానీ, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల ఇంటికల నెరవేరింది

జమ్మలమడుగు : నిరుపేదల సొంతింటి కల జగనన్నతోనే నెరవేరిందని మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 11, 12వ వార్డుల్లో ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత టీడీపీ పాలనలో నిరుపేదలకు మూడు సెంట్ల స్థలం ఇస్తామని చెప్పి సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ పాలనలో నిరుపేదలకు ఇంటి స్థలంతోపాటు ఇంటిని మంజూరు చేయించి ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం 210 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పోచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాయలో సునీత, షర్మిళ

సింహాద్రిపురం మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

పులివెందుల : ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు మాయలో నర్రెడ్డి సునీత, షర్మిళలు పడ్డారని సింహాద్రిపురం వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గడిచిన 40 సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడు వైఎస్ కుటుంబాన్ని శత్రువులా భావించి వారి కుటుంబాన్ని అణగదొక్కేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశాడన్నారు. మహానేత వైఎస్సార్‌ను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టి ఆయన మరణం తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపించడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. అలాంటి చంద్రబాబే గడిచిన ఎమ్మెల్సీ ఎలక్షన్‌లలో వైఎస్ వివేకానందరెడ్డికి ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పూర్తి మెజార్టీ ఉన్నా చంద్రబాబు నాయుడు, ఆదినారాయణ రెడ్డి, బీటెక్ రవిల ద్వారా అవినీతి సొమ్ముతో వైఎస్ వివేకాను ఓడించిన విషయం షర్మిళ, సునీతలకు తెలియదా అని ప్రశ్నించాడు. వైఎస్ వివేకా బతికి ఉన్నప్పుడు ఆయనను పూర్తిగా వదిలేసి భార్య, కూతురు హైదరాబాదులో ఉన్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ వివేకా హత్య జరిగిన తర్వాత దాదాపు రెండు నెలలు చంద్రబాబే సీఎంగా ఉన్నారన్నారు. ఇప్పుడు నర్రెడ్డి సునీత హత్య కేసును 5 రోజులలో ఛేదించవచ్చని చెప్తోంది కానీ అప్పుడు రెండు నెలలు చంద్రబాబు సీఎంగా ఉన్నాడని అప్పుడు హత్య కేసును ఎందుకు ఛేదించలేదని సునీత చంద్రబాబును ఎందుకు ప్రశ్నించదన్నారు. వైఎస్ వివేకా హత్యలో ఎవరి పాత్ర ఉందో ప్రజలందరికి తెలుసన్నారు. నర్రెడ్డి సునీత వ్యవస్థలను మేనేజ్ చేసే చంద్రబాబును అడ్డుపెట్టుకుని కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పుడు పదవుల కోసం కడప టీడీపీ ఎంపీ సీటు కోసం లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. సునీత, షర్మిళలు కేవలం చంద్రబాబు రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదవడం హేయమైన చర్యన్నారు.

సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే పాలన



తాళ్లప్రొద్దుటూరులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

కొండాపురం : సచివాలయ వ్యవస్థతో వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకే దక్కుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని తాళ్లప్రొద్దుటూరు పునరావాస కేంద్రంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవిడ్ వంటి పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కోసం అమలు చేసిన సంక్షేమ ఫలాలను ఆపకుండా జగనన్న అందించాడన్నారు. ఎన్నికల సమయంలో తప్పుడు హామీలతో టీడీపీ నాయకులు మీ ముందుకు వస్తున్నారని వారిని నమ్మవద్దు అన్నారు. గత ప్రభుత్వంకు ప్రస్తుత ప్రభుత్వంకు వ్యత్యాసాన్ని గమనించి ఓటు వేయాలన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేసి వారి ఆర్థికాభివృద్ధకి సీఎం వైఎస్ జగనన్న కృషి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ముడు పార్టీలు జతకట్టి మీ ముందుకు మోసపూరిత హామీలతో వస్తున్నారని వారికి మీ ఓటుతో తగిన బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజారెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, జెసీఎస్ కన్వీనర్ ఆర్.హరినారాయణరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మిట్టా శివశంకర్‌రెడ్డి, రహంతుల్లా, పెద్దన్న, గుర్రప్ప, కుమ్మెత నాగేశ్వర్‌రెడ్డి, ఎస్.భాస్కర్‌రెడ్డి, మునిరెడ్డి, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన మటన్, ఫిష్ మార్కెట్ ప్రారంభం



మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఓఎస్‌డీ అనిల్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : స్థానిక రాఘవేంద్ర హాల్ సమీపంలో పాడా నిధులు రూ.2 కోట్లతో నిర్మించిన మటన్, ఫిష్ మార్కెట్‌ను శుక్రవారం 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మోనోహర్‌రెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. అలాగే ఉలిమెల్ల రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో రూ.30 లక్షలతో నిర్మించిన గోశాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కమిషనర్ రమణారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జిలు కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, రజియా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



సంబటూరు గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ, కేంద్ర బలగాలు

కమలాపురం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని స్థానిక ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన సంబటూరు, కోగటంలలో కేంద్ర బలగాలతో ఆయన ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి మాట్లాడారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలన్నారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ముద్దనూరు ప్రధాన పురవీధుల్లో సుమారు 50 మంది కేంద్ర పోలీసు బలగాల బృందం కవాతు చేశాయి. వచ్చే సాధారణ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు వేయాలని సీఐ దస్తగిరి తెలిపారు. సాయుధులైన పోలీసు బలగాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తాయని సీఐ తెలిపారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. వీరపునాయునిపల్లె, ఉరుటూరు గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఆయన కవాతు నిర్వహించారు. ఎన్నికలు రోజు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రాజకీయ నాయకులు, రౌడీ షీటర్ల ఇల్లలో సోదాలు నిర్వహించారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం లక్ష్యం



వేములలో మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కును అందిస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీలు

వేముల : గ్రామీణ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారని జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, ఎంపీపీ చల్లాగంగాదేవిలు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ చేయూత చెక్కును వారు మహిళలకు అందజేసి మాట్లాడారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అయ్యేలా సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కుటుంబ వ్యవస్థలో మహిళల పాత్ర కీలకమని, మహిళలు పొదుపు పాటించడం ద్వారా ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళల కోసమే సీఎం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. మండల వ్యాప్తంగా 1037 మందికి వైఎస్సార్ చేయూత ద్వారా రూ.1.94 కోట్ల మేర మహిళల ఖాతాలో జమచేశారన్నారు. మనకోసం ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం జగన్‌కు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని, ఆయనను మళ్లీ సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి వారు సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే రూ.1.94 కోట్ల వైఎస్సార్ చేయూత మెగా చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, ఏపీఎం మంజునాథ, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్‌రెడ్డి, గంగులయ్య, జర్మియా, మహిళలు, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

చెన్నూరు : స్థానిక వనం వీధిలో శుక్రవారం రాత్రి విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి కాటంవీర బ్రహ్మయ్యను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 60 బస్తాల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకుని చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామన్నారు. కాటం వీర బ్రహ్మయ్యపై కేసు నమోదు చేశామన్నారు.

గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలి



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

పులివెందుల టౌన్ : టీడీపీ, జనసేన అల్లరిమూకల దాష్టీకానికి బలైన ఆడబిడ్డ గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళా నాయకులతో కలిసి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

పంట ధృవీకరణ పత్రాల పంపిణీ



రైతులకు ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న ఏఓ

లింగాల : మండలంలోని కామసముద్రం ఆర్‌బీకే పరిధి దొండ్లవాగు గ్రామంలో రబీ 2023-24 సీజన్‌లో పంట నమోదు చేసుకున్న రైతులకు శుక్రవారం పంట నమోదు ధృవీకరణ పత్రాలను ఏఓ రమేష్ స్థానిక సర్పంచ్ భవాని రామ్మోహన్‌రెడ్డితో కలిసి రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ధృవీకరణ పత్రాలను ఆర్బీకే సిబ్బంది నుంచి పొందాలన్నారు. ఈ ధృవీకరణ పత్రం పొందిన రైతులకు పంటల బీమా, పంట నష్టపరిహారం, రైతు భరోసా, పీఎం కిసాన్, సున్నావడ్డీ, పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు తదితర వాటిని పొందేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు తమ పొలంలో ఏయే పంటలు ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు, వర్షాధారమా, నీటి ఆధారమా, పంట నాటిన, విత్తిన తేదీ, పంట రకాలు, ఖాతానెంబర్లు, సర్వే నెంబర్, విస్తీర్ణం తదితర విషయాలన్నీ ఇందులో చూసుకోవచ్చన్నారు. ఆర్‌బీకే సిబ్బంది పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకు బాధ్యతగా పంట నమోదు పత్రాలను అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వార్డుల్లో వైఎస్సార్‌సీపీ ఇంటింటా ప్రచారం



ఓట్లు అభ్యర్థిస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లి కిశోర్, తదితరులు

పులివెందుల టౌన్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పులివెందులలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 15వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ బొగ్గిటి డేనియల్ పురుషోత్తం, లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి కృష్ణమూర్తి, కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ కోళ్లభాస్కర్, సూరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే 4వ వార్డు కౌన్సిలర్, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లి కిశోర్ ఆధ్వర్యంలో గాంధీనగర్, కచేరి వీధి, పురుషోత్తంరెడ్డి కాలనీ, తదితర ప్రాంతాల్లో ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన లబ్ధి గురించి వివరించారు. త్వరలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మళ్లీ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. అలాగే పలు వార్డులలో ఆయా వార్డుల కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంబకపల్లి అంజి, నూరుబాషా సంఘం అధ్యక్షుడు ఫక్రుద్దీన్, వీరయ్య, సుధాకర్, అజరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ

వేంపల్లె : మండలంలోని కుప్పాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సునీత తెలిపారు. గర్భిణీ, బాలింత మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి అవగాహన కల్పించామన్నారు. అలాగే రక్తహీనత, ముర్రుపాలు తదితర వాటిపై తల్లులకు వివరించినట్లు తెలిపారు. సూపర్వైజర్ నాగరత్న, ఏఎన్ఎం జ్యోతి, మహిళా పోలీసు అయిషా పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు భూమి పూజ

చక్రాయపేట : మండలంలోని కె.ఎర్రగుడి నుంచి కల్లూరుపల్లె తాండా వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. సింగిల్ రోడ్డుగా ఉన్న ఈరోడ్డు విస్తరణకు(6, 5 కిమీ) ప్రభుత్వం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేసి టెండర్లు నిర్వహించింది. పనులను దక్కించుకున్న కదిరికి చెందిన శివసాయి కన్‌స్ట్రక్షన్ వారు శుక్రవారం పనులను ఆర్అండ్‌బీ డీఈ చంద్రశేఖరరెడ్డి చేతుల మీదుగా కల్లూరుపల్లె క్రాస్ వద్ద భూమిపూజ నిర్వహించారు. ఏఈ, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.